# అక్షర సేద్యం

కవిత్వం




బైతి దుర్గయ్య

# అక్షర సేద్యం

కవితా సంపుటి


| | | |
|---|---|---|
| ప్రథమ ముద్రణ | : | నవంబర్ 2014 |
| హక్కులు | : | రచయితవి |
| ప్రతులకు | : | భైతి దుర్గయ్య, టీచర్<br>గ్రా॥ రాముని పట్ల,<br>మం॥ చిన్నకోడూర్<br>సిద్ధిపేట, మెదక్ జిల్లా – 502267<br>సెల్ : 9959007914<br>email : durgambhaithi@gmail.com |
| ప్రచురణ | : | యువసాహితి సమితి, మెదక్ జిల్లా<br>సిద్ధిపేట. |
| ముఖ చిత్రం | : | పర్కపెల్లి యాదగిరి |
| వెల | : | |
| డి.టి.పి. & గ్రాఫిక్స్ | : | శ్రీ కమల్ గ్రాఫిక్స్<br>సిద్దిపేట... 9885841905 |
| ముద్రణ | : | |

# <u>ముసుం</u>


| | | | |
|---|---|---|---|
| 1. | గొంగడి గోస | .... | 11 |
| 2. | మానవత్వం | .... | 15 |
| 3. | అన్నదాత | .... | 17 |
| 4. | మహాత్మా మళ్ళీ జన్మించు | .... | 19 |
| 5. | ఊరు మారింది | .... | 21 |
| 6. | వలస ఖైదీ | .... | 23 |
| 7. | రేపటి స్వప్నం | .... | 25 |
| 8. | పల్లెటూరు | .... | 27 |
| 9. | ఏమి తెలుసు | .... | 29 |
| 10. | గురుదేవా మీకు వందనం | .... | 31 |
| 11. | నగ్నసత్యాలు | .... | 33 |
| 12. | యువత స్ఫూర్తి ప్రదాత | .... | 34 |
| 13. | మండే గుండెలు | .... | 36 |
| 14. | జాతీయ సమైక్యతా చిహ్నం | .... | 37 |
| 15. | కల్పవల్లి | .... | 38 |
| 16. | జ్ఞాపకదీపిక | .... | 40 |
| 17. | ఎన్నికలలు | .... | 42 |
| 18. | మూగబోయిన బొమ్మ | .... | 43 |
| 19. | ఉద్యమ తరంగాలు | .... | 44 |
| 20. | సామాన్యుడి ఆక్రోశం | .... | 46 |
| 21. | ప్రియమైన నీకు | .... | 48 |
| 22. | చరిత్ర కెక్కని వీరత్వం | .... | 49 |
| 23. | చదువే నేరమా | .... | 51 |
| 24. | ఆత్మఘోష | .... | 53 |
| 25. | ముళ్ళబాటలు | .... | 55 |
| 26. | నీ జతకై | .... | 57 |
| 27. | తొక్కుడు బండ | .... | 59 |
| 28. | వరుసలు | .... | 61 |
| 29. | విలువల పతనం | .... | 62 |
| 30. | కొడగట్టిన దీపాలు | .... | 64 |
| 31. | మసకబారిన వెలుగుదివ్వెలు | .... | 67 |
| 32. | చేజారిన మస్తిష్కం | .... | 69 |

# గొంగడి గోస

గొంగడి భుజాన వేసుకొని
గొడ్డలి చేత పట్టుకొని
సద్ది దూపకు చంకనేసుకొని
గొర్రెల వెంట చేను చెల్కకు
తిరిగే సంచార జీవి కుర్మగొల్ల

నిప్పులు చిమ్మె ఎండకు
రాతి బండ లా మారి
పిడుగులు కురిపించే
వానకు గొంగడికొప్పెరనే
గొడుగు గా చేసుకొని
ఎముకలు కొరికే చలిని
ఎదతో ఎదుర్కొనే శ్రమజీవి

జిట్టి పూసల్లో ఆధారమై
పెళ్ళి పందిట్లో పోలు దారమై
రక్షాబంధనమయిన ఉన్నికి
రక్షణేది.....?
ఏకులు నేసే ఏకు బద్ద
పోరగాళ్ళ ఆట బాణమైంది
ఉన్ని దారం వడికే కదురు
అలిగి అటకెక్కింది

రంగు రంగుల రగ్గుల రాకతో
గొంగళి నేసే మగ్గం
గోడు చెప్పుకోలేక మూలవడింది

పుట్టు గొంగళ్ళు కప్పుకొని
పండుగలు చేసేది పోయి
పుట్టిన రోజు సంబరాలకు
కేకులు చాక్‌లెట్లు పంచుకొనే
విదేశి బతుకులాయె

కుర్మ వాడల్లో మారు మోగే ఢమరుకం
డోలు దెబ్బలు మూగబోయి
చెవులు పగులకొట్టుకునే
డిజె సౌండుల రణగొణధ్వనులు
గొల్ల సుద్దుల ఆట పాటలు
గోడ చాటుకు పోయి
ఇంటి మనుషులు
తెర మీద బొమ్మలయ్యారు

పాలగోకు తినడానకి
పాలకుండ చుట్టు బంతికట్టె
చిన్నారి పిల్లలు
పిజ్జా బర్గర్ల రుచులకై
బేకరీలకు బానిసలయ్యారు

మల్లన్న బీరప్ప ఒగ్గు కథలు
మరిచి పోయి
మాయ దారి సీరియల్లు
మంత్ర మేసి నట్లాయె

పడుచు వయసు రాకుండానే
పెళ్ళి పీట లెక్కె కన్నె పిల్లలు
పదోతరగతి చదువకుండానే
పశువుల కాపర్ల
అవతారమెత్తె బడీడుపిల్లలు
శాపగ్రస్తమైన సంప్రదాయంలో
నలుగు తున్న సమిధలు

గుడుక కింది గొర్రె పిల్లలను
వదిలినట్లు...
గూట్లె పెళ్ళాం పిల్లలను
విడిచిపెట్టి
గొర్రెలతో మన్నెం పోయిన
కాపర్ల కన్నీటి జ్ఞాపకం.

దొంగరాతిరి తోడేలు
మందలో దుంకితే గొర్రెలు
చెల్లా చెదురయినట్టు
దళారి వ్యాపారుల మాయమాటలు.....

గొర్రె కసాయిని నమ్మినట్లు
నమ్మితె నిలువునా అమ్ముడు పోయిన వైనం
ముందు చూపే కాని
వెనుక చూపు లేని గొర్రెల్లా...

తుమ్మ కొమ్మల్లో ముల్లును విడిచి
ఆకులు మేసే గొర్రెలాగా
కష్టాల చెలిమెలో సుఖాన్ని వెతుక్కునే
గొర్రె తోక జీవితం.

గొర్రె పొట్టేళ్ళ కోట్లాటకు
గున పాలే పిండయినట్లు
గొల్ల కుర్మలు ఏకమై
కుటిల పాలకుల పాపాల
కొండల్ని ఢీ కొట్టి.
అంతరిస్తున్న కులవృత్తిని
తిరిగి నిలబెట్టె
తడకలమవుదాము.

అక్షరం 'సూర్య' దినపత్రిక
31 డిసెంబర్ 2012

"ఇరుసు" కవితా సంకలనం
2013

# మానవత్వం

ఉదయ భానుని వెచ్చని కిరణాలు
పుడమి తల్లిని చేరుతన్న వేళ
యాంత్రిక జీవనంలో
మనిషి మోడుగ మారిన వేళ
పొరలుగప్పిన మానవత్వం

మున్సిపాలిటి చెత్తకుండీకి చేరువై
వీధులన్నీ ప్రతిధ్వనించగ
పేగు తెంచుకున్న శిశువు
అరణ్యరోధన

మతిలేని
గుస గుసల వ్యంగ్య మాటలు
దారిన వెళ్ళే సబ్బండ
కుత్సిత జనం
మన కెందుకులే అని
మరలి పోవుచున్నంతలో
ఎదుటి వారికి నీతులు చెబుతూ
గోతులు తవ్వేగోడ చాటు బడాయిలు

ఓట్ల కోసం కోటి కథలు చెబుతూ
పబ్బం గడుపుకునే పాలకులు

సేవల ముసుగులో పేరుకై
పాకులాడే నటశేఖరులు
అయిన వారిని గాలికి వదిలేసి
అందలమెక్కె గురివిందలు

అందరూ, ఎందరో
మరెందరో
మౌనవ్రతం చేస్తుండగా
అమృత హస్తాలనందిస్తూ
శిశువును అక్కున చేర్చుకుంది
ఒక అవ్వ

చెత్త ఏరుకునే స్వాతిముత్యం
పరిమళించిన మానవత్వం
సమాజానికి పట్టిన
చెత్తను తీసేదెవ్వరు ?

"శ్రావ్య" వారపత్రిక
20 ఫిబ్రవరి 2014

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Akshara+Sedyam**

* * *